### నూతన నియామకం

వనస్థలిపురం, ఫిబ్రవరి 25: హస్తినాపురం డివిజన్ ద్వారకానగర్ కాలనీ కమిటీ ఆదివారం ఎన్నికైంది. కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఎన్నికల్లో సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జక్క దామోదర్‌రెడ్డి, కోశాధికారిగా కొల్లు నర్సింహారెడ్డిలు ఎన్నికయ్యారు.

### గూడూరు కాంగ్రెస్ పార్టీ కమిటీ

కందుకూరు, ఫిబ్రవరి 25: కందుకూరు మండల పరిధిలోని గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని నియమించినట్లు మండల కో ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ భేగ్ తెలిపారు. ఆదివారం గ్రామంలో సమావేశం నిర్వహించిన అనంతరం, అధ్యక్షునిగా ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గొల్కొండ సాయిలు, కార్యదర్శిగా నర్ల రాఘవేందర్, యూత్ అధ్యక్షునిగా చిలకల శ్రీరాములు, కార్యదర్శిగా రాము, కమిటీ సభ్యులుగా నర్సింహ కుమార్, సురేందర్, లింగయ్య, కిషన్, అజ్జు, దేవేందర్, శేఖర్, రాంబాబు, నర్సింహ, శ్రీకాంత్, బాలు, శ్రీను, శ్రీశైలం, సుధాకర్, మహేందర్, ప్రవీణ్, శ్రీను, రఫీక్, విజయ్, బాలక్రిష్ణ, యోహానులను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బుక్క పాండు రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పొలం గట్టుపై కూర్చున్న జంగయ్య



టమాట సాగులో రైతు రాజేష్

# మళ్లా.. బోరుకాడ సచ్చుడే..

"గత పదేండ్లలో ఎన్నడూ విద్యుత్తు కోతలు లేవు.., సాగునీటికి కొరత లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులకు కష్టాలు మొదలైనాయని పలువురు రైతులు నెత్తి నోరు బాదుకుంటున్రు. కరెంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వని పరిస్థితులు దాపురించాయని, రైతుల బతుకంతా ఇంక బోర్లకాడ సచ్చుడే.. అని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్రు. కానీ, నేటి పాలకులు ఆ రైతుల గోసను వినిపించుకునే పరిస్థితులో లేరు. 24 గంటల కరెంటు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా రైతులకు స్వర్ణ యుగాన్ని జూపిన్రు మాజీ సీఎం కేసీఆర్."

- అద్దుమరాత్రి పురుగు బూషి అనక పోవుడాయె..
- ఎండాకాలం సాగు అరకొరే..
- ఆ పదేండ్లు మంచిగుండే..
- కేసీఆర్ సార్ రైతును రాజుగా జూసిండు

వ్యవసాయ యూనివర్సిటీ , ఫిబ్రవరి 24: 'ఈనొచ్చినంక (రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి) మళ్లీ బోరుకాడనే సచ్చుడాయే.., ఎప్పుడొస్తదో ఎప్పుడు కరెంటు పోతదో తెలియదాయే.. నాత్రి పగులు ఇక్కడే ఉండడాయే, అందుకే పొయినేడు మూడెకరాలు నాటిన, ఇప్పుడేమో.. పావెకరా వరి నాటిన, పూల మొక్కలేస్తున్నమని' మహేశ్వరం మండలం సిరిగిరిపురం జంగయ్యను తన వ్యవసాయ క్షేత్రంలో "నమస్తే" పలరించగా వెలువడిన రైతుల ఇబ్బందికర విషయాలివి! వేసవి కాలం, పంటలకు తెగుళ్లు తక్కువ కరెంట్ ఉంటే మంచి పంటలు పండించొచ్చు అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కనీసం పది గంటలుండటం లేదని ఆందోళనగా చెబుతున్నారు. చాలా మంది రైతులు తమ పొలాలను బీళ్లుగా ఉంచారు. ఉదయం 9 తర్వాత త్రీ ఫేజ్ కరెంట్ పోయి, 11 గంటలకు మళ్లీ మ.3 గంటలకు, రాత్రి 9 గంటల నుంచి మధ్యరాత్రి 3.20 గంటలకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు మూడెకరాలు పారేది. పావెకరా పారడం లేదు. కరెంటు గోసతో నిత్యం ఇబ్బందులు పడుతున్నం. ఈ సారి సాగుపై భరోసా తగ్గింది. అందుకే ఎక్కువ నీరందే పంటలను తగ్గించాం. పదెకరాలకు బదులు రెండున్నర ఎకరాలలో కూరగాయలు పెట్టాం. వాటితోనే మా బతుకంతా అంటూ రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రైతును పలుకరించినా కరెంట్ కష్టాలు చెబుతున్నారు. సమీప రైతులు నర్సయ్య, జంబులయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పది మంది రైతులు కలిసినా కరెంట్ పైనే చర్చ, ఆ పదేండ్లు బాగుండే.., కంటి నిండా నిదురపోతిమి.., ఎప్పుడూ కరెంటుండేది, మాకు అవసరం ఉన్నప్పుడల్లా మోటరేసేటోళ్లం, మంచిగా పంటలొచ్చేయి, కేసీఆర్ సార్ ఆలోచించి రైతుల బాధలు తీర్చేటోడు.. అంటూ రైతు జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ సమీప రైతులు ఆకు కూరలు, కూరగాయలు సాగు చేసి నగర మార్కెట్‌కు తరలించడం గత పదేళ్లలో పరిపాటిగా మారింది. కానీ, అనుకోని విధంగా సీఎం మారడంతోనే రైతు కంట్ల మన్ను పోసినంత పనైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఈయనే ఉంటే సమీపంలో రియల్ ఎస్టేట్ భూములుగా మారక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. మా తాతల నాటి నుంచి పొలం పనులపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాం. మా పిల్లలు వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్లకు అమ్మేసే పనిలో ఉంటే, మా పొలాలు మాత్రం మేమున్నంత వరకు ఉండాల్సిందేనని పట్టుబట్టామని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ పాలనంతా రైతుకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మంచి పంటలు పండించామన్నారు.

### సాగుపై వివక్ష తగదు...



80 శాతానికి పైగా వ్యవసాయ అనుబంధ రంగాలపై జీవనం కొనసాగించే తెలంగాణలో, గత పదేండ్లలో సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా సాగుకు ప్రాధాన్యత ఇచ్చారు. అందుకు అనుగుణంగా యువత సైతం ప్రణాళిక సిద్ధం చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. కానీ, వ్యవసాయంపై ఎలాంటి అవగాహన లేని నేతలు అధికారంలోకి వచ్చాక, గత సీఎం చేసిన పనులకు వ్యతిరేకంగా ప్రధానంగా బోరుబావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ కోతలు విధించడం సరికాదు, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం.

– వెంకట్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు, తుక్కుగూడ



గుర్రంగూడలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## సేవాలాల్ ఆశయ సాధనకు కృషి

- సేవాలాల్ జయంత్యుత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 25: సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట పరిధిలోని గుర్రంగూడ జీపీఆర్ కన్వెన్షన్ హాల్ గుర్రంగూడ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంజార సంఘం నాయకులు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డిని, బాలు నాయక్, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం, సబితా రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలో సేవాలాల్ మందిరానికి స్థలం కేటాయించామని పేర్కొన్నారు. సేవాలాల్ చరిత్రను రేపటి తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మారెడ్డి, శంకర్, ఏనుగు రాంరెడ్డి, బీమిడి జంగారెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, అశోక్, సాయికిరణ్, గుర్రంగూడ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినగర్ సౌత్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 25: నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ సౌత్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బద్దం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.రేవంత్ గౌడ్, ఏలె సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ ఉమేష్ గౌడ్, కోశాధికారిగా పీఎస్ రాము, సంయుక్త కార్యదర్శులుగా కె.పరమేశ్వర్‌రెడ్డి, ఎస్.శివక్రిష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎం.వీరక్రిష్ణారెడ్డి, పొలంపల్లి బుచ్చిరాము నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బద్దం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో త్వరలో మరోసారి సమావేశమై ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి: సీఐ వెంకటేశ్వర్లు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 25: శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లును స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కలిసి ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపడ్తామన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులున్నా తమను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, నరేష్, కిషన్, నాగరాజు, జలేందర్, కిరణ్, శశి, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి




ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని సన్మానిస్తున్న మక్సూద్ అహ్మద్

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 25: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మక్సూద్ అహ్మద్ ఆధ్వర్యంలో మలక్‌పేటలో నిర్వహించిన కార్యక్రమానికి షబ్బీర్ అలీ విచ్చేయగా ఆయనకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీకి గజమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదిర్శ మక్సూద్ అహ్మద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ స్కీం లు, సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఆకుల రాజు, జాఫర్ ఇక్బాల్, చౌకి రవి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల పందేల్లో పాల్గొన్న నిర్వాహకులు, భక్తులు

## వెంకన్న బ్రహ్మోత్సవాల్లో ఎడ్ల పందేలు

కందుకూరు, ఫిబ్రవరి 25: కందుకూరు మండల పరిధిలోని పులిమామిడిలో గల చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎడ్ల పందేలను నిర్వహించారు. పండితులతో పాటు నిర్వాహకులు. వివిధ పార్టీల నాయకులు, భక్తులు సమష్టిగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా నిర్వహించిన పందేల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎడ్ల పందేల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి కింద రూ.35 వేలు, రెండో బహుమతి కింద రూ.25 వేలను, మూడో బహుమతి కింద రూ.15 వేలను దేవాలయ కమిటీ సభ్యులు అందజేశారు. కమిటీ సభ్యులు, పండితులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అలనాటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు

కందుకూరు, ఫిబ్రవరి 25: కందుకూరు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఒక వేడుకలా వారి సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కందుకూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1994 – 1995వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో సమావేశం అయ్యారు. అలనాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పుడు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. వారు స్థిరపడ్డ రంగాలను చెప్పుకొని ఆనందం వ్యక్తం చేశారు. 30 యేండ్ల అనంతరం కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా సహపంక్తి భోజనాలు చేశారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు జగన్మోహనా చారి, పెంటారెడ్డి, సుదర్శన్, దుర్గాలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో షబ్ ఏ బరాత్

కందుకూరు, ఫిబ్రవరి 25: భక్తి శ్రద్ధలతో ముస్లింలు 'షబ్ ఏ బరాత్'ను ఆదివారం జరుపుకున్నారు. ముస్లిం సోదరులు గ్రామాల్లోని సమాధుల వద్దకు వెళ్లి పువ్వులతో ఫాతి ఇచ్చారు. పేదలకు దాతృత్వం, ఆహారాన్ని అందించారు. మరణించిన వారి జ్ఞాపకార్థం రాత్రి వేళల్లో జాగరణ చేయడం అనవాయితి. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ దావుద్, ముస్లింలు పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం నాయకులు



వెంకటేష్‌కు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

### మాజీ ఎంపీటీసీ వెంకటేష్ సేవలు మరవలేనివి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 25: నిత్యం ప్రజల సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు ఎంతో సేవ చేసిన మాజీ ఎంపీటీసీ గౌర వెంకటేష్ సేవలు మరవలేనివని నాయకులు కొనియడారు. ప్రతి సంవత్సరం గౌర వెంకటేష్ వర్ధంతిని పార్టీలకు అతీతంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఆదివారం బడంగ్‌పేటలో సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అందరి ఆదరాభిమానాన్ని వెంకటేష్ చూరగొన్నారని వక్తలు అన్నారు. వెంకటేష్ ఆశయ సాధనకు కృషి చేస్తామని పలువురు నేతలన్నారు. కార్యక్రమంలో సంజీవ రెడ్డి, కర్రె బల్వంత్, ప్రభు, గట్టు బాలకృష్ణ, చిత్రం శ్రీను. శ్రీకాంత్ ఉన్నారు.

### సంస్థాన్ సాయినగర్ కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణారెడ్డి

హయత్‌నగర్, ఫిబ్రవరి 25: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత, షిర్డీ సాయినగర్ సంస్థాన్ సాయినగర్ కాలనీ నూతన కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కమిటీ జనరల్ సెక్రటరీ యానాల కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ కమ్యూనిటీ హాలులో ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కాలనీ వాసులు తెలిపారు. కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా జి.సీతారాం, ఉపాధ్యక్షురాలిగా టి.శోభారాణి, జనరల్ సెక్రటరీగా ఏ.రామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా కె.బాల్‌రాజ్ గౌడ్, ట్రెజరర్‌గా కె.బాలకృష్ణ, పలువురు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని హామీనిచ్చారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా..





సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ పి.కరుణాకర్ బాబు, చిత్రంలో ఏడీఈ యుగేందర్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది

హయత్‌నగర్, ఫిబ్రవరి 25: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ప్రత్యేకంగా దృష్టిని సారించాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ పి.కరుణాకర్ బాబు ఆదేశించారు. హయత్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలోని సంబంధిత అధికారులు, సిబ్బందితో ఆయన ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులందరికి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో పాటు సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని సూచించారు. విధుల్లో ఏమాత్రం అలసత్వం వహించరాదని, విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు సకాలంలో స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు, పక్కా ప్రణాళికలు రూపొందించుకుని 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పీక్ లోడ్ అవర్స్‌లో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా వారి ఎఫ్ఓసీ పరిధిలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ పరంగా సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూం ఫోన్ నం.79016 79095లో సంప్రదించాలన్నారు. సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని సెక్షన్ కార్యాలయం సరూర్‌నగర్ ఫోన్ నం.94901 53567, కొత్తపేట ఫోన్ నం.94901 53568, ఆర్‌కేపురం ఫోన్ నం. 94901 53569, ఎల్బీనగర్ ఫోన్ నం. 94901 53571, గ్రీన్‌హిల్స్ ఫోన్ నం. 70131 74759, బండ్లగూడ ఫోన్ నం.83339 24861, హయత్‌నగర్ ఫోన్ నం. 94901 53577, ఆటోనగర్ ఫోన్ నం. 94931 93148, శాంతినగర్ ఫోన్ నం. 94901 53588, పెద్ద అంబర్‌పేట ఫోన్ నం. 83339 24864లలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సరూర్‌నగర్ డీఈ కె.రామకృష్ణ, ఏడీఈ యుగేందర్, ఏఈలు ఆంజనేయులు, చంద్రమౌళి, దిలీప్, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ సరఫరాపై అప్రమత్తం కావాలి

కందుకూరు, ఫిబ్రవరి 25: విద్యుత్ సరఫరాలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఈ రాజారాం రెడ్డి తెలిపారు. కందుకూరు మండల కేంద్రంలో గల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్యుత్‌తో పాటు అంతరాయం ఏర్పడకుండా సరఫరా చేయడంలో అధికారులతో పాటు సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని ఏ మాత్రం అలసత్వం వహించరాదని తెలిపారు. అంతరాయం ఏర్పడినప్పుడు సకాలంలో స్పందించాలని, నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అందుకు కావాల్సిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఏఈలు తమ పరిధిలో విద్యుత్ సరఫరా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీఈ కేవీన్ రెడ్డి, ఏఈ రమేష్ గౌడ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైన్ ఆర్ట్స్ క్యాంప్ నిర్వహణ అభినందనీయం

- ప్రొఫెసర్ కోదండ రాం
- చైతన్యపురిలో మూడు రోజుల ఫైన్ ఆర్ట్స్ క్యాంప్ షురూ..



ఫస్ట్ స్టెప్ ఆర్ట్ పేరుతో నిర్వహించిన ఫైన్ ఆర్ట్స్ శిబిరంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండ రాం, తదితరులు



ఫైన్ ఆర్ట్స్ శిబిరంలో చిత్రాన్ని వేస్తున్న కళాకారుడు నరేష్ బొల్లు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 25: ఫైన్ ఆర్ట్స్ క్యాంప్‌ను అద్భుతంగా నిర్వహించడం అభినందనీయమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. చైతన్యపురిలో సామల లక్ష్మయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు 'ఫస్ట్ స్టెప్ ఆర్ట్' పేరుతో నిర్వహిస్తున్న ఫైన్ ఆర్ట్స్ క్యాంపును కోదండరాం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫైన్ ఆర్ట్స్ కళ గొప్పతనాన్ని తెలిపే విధంగా, ప్రతిభను వెలికితీసే విధంగా క్యాంపును నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ అనుబంధంతో పెయింటింగ్‌లో ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సును సామల లక్ష్మయ్య ఇనిస్టిట్యూట్ వారు ప్రారంభించడం శుభ పరిణామమన్నారు. బీఎఫ్ఏలో సీటు రాని వారికి సామల లక్ష్మయ్య ఇనిస్టిట్యూట్‌లో చక్కని అవకాశం లభిస్తుందన్నారు. హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎన్‌వీ రమణారెడ్డి మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్‌కు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ ఫైన్ ఆర్ట్ క్యాంపులో 8 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొన్నారు. ఈ క్యాంపు సోమవారం వరకు కొనసాగుతుందని క్యాంపు నిర్వాహకులు రేవతి సామల, క్యూరేటర్ నరేష్ బొల్లు తెలిపారు. కార్యక్రమంలో చిత్రకారులు గుర్రం మల్లేశం, పీజే స్టాలిన్, ఆశా రాధిక, లావణ్య దల్, నయాకోటి దామోదర్, దేవేంద్ర తంబూరు, సుంకోజు రమేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. CHIEF JUDGE, C.C.C, AT: HYDERABAD.
I.A.No. 215 of 2024
IN
I.A.No. 523 of 2023
IN
O.S.No. 461 of 2022
Between:
Pingle Phanindra Bhardwaja
... Petitioner/ Petitioner/ /Plaintiff
AND
Kakani Sri Ramachandra Murthy & another
... Respondents/ Resondents/ Defendants
To,
1. Kakani Sri Ramachandra Murthy, S/o. Late K. Satyanarayana Rao, Aged: 56 years, Occ: Business, R/o: 16-11-16/G/3, Plot No. 79, Sripuram Colony, Amberpet, Malakpet, Hyderabad-36. And Flat No.102 & 103, Kamala Towers, Kamalanagar, ECIL Post, Hyderabad-62.
2. Sub Registrar, Office of SRO, Azampura, Hyderabad.
...Respondent/ Respondents/ Defendants
**NOTICE**
Please take Notice, that the above I.A. No.215 of 2024 IN I.A.No. 523 of 2023 IN O.S.No. 461 of 2022 under specific performance against Resondent/ Defendant No.1, above petition filed under Section 28 of Specific relief Act seeking enlargement of time to deposit part sale consideration in the court account of Chief Judge CCC, Hyderabad to comply the Decreetal order, I.A. No.215 of 2024 stands posted on 14-03-2024 for your appearance at 10.30 A.M either by you personally or through your counsel on the above said date before Hon'ble Court and otherwise the above matter will be decided as per law.
// BY ORDER COURT //
PINGALI RAMESHWAR RAO,
V.NAROTHAM RAO,
ADVOCATES
Flat No. G-4, 8/43/3/3/3, Srininivasa Residency, Srinivasa Colony, Uppal-39.
Ph: 9392470252, 9347082227.
rameshwarrao.pingali@gmail.com